TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 52 గురువారం, మార్చి 19, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

### ఖర్చులు పోగా మహిళలకు నెలకు రూ.70 వేలు

# మిగులుతుంది



**హైదరాబాద్, మార్చి 18:** మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహిళలకు రూ. వేల కోట్ల సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రెండో రోజు ఆర్టీసీ పురోగతి, మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేశామని.. ఈఎంఐలు పోగా మహి ళలకు నెలకు రూ.70 వేలు మిగులుతుందని చెప్పారు.ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్ని బస్‌స్టేషన్లలో రూ.100 కోట్లతో మౌలికవసతులు కల్పించామని అన్నారు. ఏటూరునాగారం, పెద్దపల్లి జిల్లాల్లో బస్‌డిపోలు ఏర్పాటు చేశామన్నారు. ఆర్టీసీ కార్మికులు మరణిస్తే రూ.కోటి బీమా ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నామన్నారు. పీఎఫ్ బకాయిలు రూ.1,355 కోట్లు ఉంటే.. రూ.650 కోట్లకు తగ్గించినట్లు చెప్పుకొచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు సాధికారత వచ్చిందన్నారు.అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనఇక అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. మొక్కజొన్న రైతులకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. మొక్కజొన్న సంచులతో అసెంబ్లీలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రయత్నించగా. వారి వద్ద నుంచి వాటిని స్లాక్కున్నారు. మార్షల్స్ వైఖరిపై నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనం తరం మాట్లాడిన హరీష్ రావు.. 8 లక్షల ఎకరా ల్లో రైతులు మట్నక్కజొన్న పండించారని గుర్తు చేశారు. తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా రైతులు నష్ట పోయారని.. 25 శాతం పంట దళారుల చేతికి వెళ్తుందన్నారు. పంటల బీమా అమలు చేయట్లేదని. ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే ఇవ్వాల

## మూసీ ప్రాజెక్టుపై అధికార, ప్రతిపక్ష

# ఎమ్మెల్యేల వాదోపవాదాలు

**హైదరాబాద్ :** మూసీ నది పునరుజ్జీవం ప్రాజెక్టుపై ఇవాళ శాసనసభలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని, ప్రభుత్వ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. ప్రజల జీవితాలు బాగు పరచాలన్న సంకల్పంతో ఒక యజ్ఞం చేపడుతున్నామని ప్రతిపక్షం ప్రతి దానికీ అడ్డుపడడం తగదని ప్రభుత్వం తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తన వైఖరి మార్చు కోవాలని, సభలో పూర్తి స్థాయి చర్చకు తాము సిద్ధమని ప్రకటిం చింది. మంత్రి శ్రీధర్‌బాబు సమాధానాలపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య చర్చ ఆసక్తికరంగా జరిగింది. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాల సమయం చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితర సభ్యులు మాట్లాడారు. బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు మూసీ ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైందని, రూ. 6 వేల కోట్ల నుంచి రూ. 7 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. సుమారు 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తుది ఎన్యుమరేషన్ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు.మూసీని మురికికూపం చేసిందే కాంగ్రెస్ : మూసీ ప్రాజెక్టుపై తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా మంత్రులు దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం



చేశారు. మూసీని మురికికూపంగా మార్చిందే కాంగ్రెస్ పార్టీ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై కేటీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కొంత సంవాదం జరిగింది. మూసీ అభివృద్ధి కాకూడదని ప్రతిపక్షం కోరుకుంటోందని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. మూసీ ప్రజలు మురికి కూపంలో బతకాలనే ప్రతిపక్షం కోరిక సరైనది కాదన్నా రు.“మూసీ పరివాహక ప్రజలు అపరిశుభ్రత వాతావరణంలో జీవిస్తున్నారు. మూసీ ప్రజల జీవనగతులు మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. మూసీ అభివృద్ధి కాకూడదని ప్రతిపక్షం కోరు కుంటుందా? నగరానికి మణిహారంగా మూసీని మార్చాలని ప్రయత్నిస్తున్నాం. మూసీ పరివాహక ప్రజలకు పునరావాసం కల్పిస్తామని చెప్పాం. మూసీ ప్రజలు మురికికూపంలో బతకా లనేదే ప్రతిపక్షం కోరిక.18 నెలలో తయారవుతుందన్న మూసీ డీపీఆర్ రెండు నెలల్లోనే ఎలా తయారైందని మాజీ మంత్రి కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఒకవేళ డీపీఆర్? పూర్తైయి ఉంటే సభ ముందు ప్రవేశపెట్టాలని కోరారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని పేదల ఇళ్లు కూల్చకుండా అభివృద్ధి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన శ్రీధర్‌బాబు డీపీఆర్ రెండు నెలల్లో పూర్తి కాలేదని తెలిపారు. 2024 డిసెంబర్‌లో మెయిన్ హార్ట్ అనే సంస్థకు బాధ్యతలు అప్ప గించగా, 2026 ఫిబ్రవరిలో ఆ సంస్థ ప్రభుత్వా నికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.ఆ విషయాలు చెబితే సభలో కూడా ఉండరు : ఫైవ్ స్టార్ హోటల్‌లో కాకుండా మూసీ బాధితుల సమక్షంలో ప్రజెంటేషన్ పెట్టాలని తాము కోరామని, కానీ ప్రభుత్వం బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో నిర్వ హించడం వల్ల ఆ కార్యక్రమానికి రాలేదని కేటీ ఆర్ తెలిపారు. పేదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రేమ వలక బోసు_న్నారని, ఖమ్మం పట్టణంలో వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చా రని ఆక్షేపించారు. మూసీ ప్రజలు మురికికూపంలో బతకాలనే ప్రతిపక్షం కోరిక సరైనది కాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆక్షేపించారు. వెలుగుమట్ల అంశంపై చర్చకు సిద్ధమన్న మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్ని విషయాలు వెలుగులోకి వస్తే గులాబీ నేతలు సభలో కూడా ఉండలేరని ఎద్దేవా చేశారు.

## రాజకీయాల్లో విరమణ అంటూ ఉండదు

## రాజ్యసభలో ప్రధాని మోదీ

**న్యూ ఢిల్లీ :** రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, పదవీవిరమణ చేసిన సభ్యులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సభ నుంచి వెళ్లేవారు కొత్తగా వచ్చేవారికి స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. సభలో చర్చలు జరిగేటప్పుడు ఎన్నో రకాలు వాదనలు జరుగుతాయన్న మోదీ, ప్రజా ప్రయోజనాల పరిరక్షణే వాటి అంతిమ లక్ష్యమన్నారు.“సభలో వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. వాటిలో ప్రతి సభ్యుడు ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తారు. కొన్ని మంచితో పాటు చెడు అనుభవాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లోనే పార్టీలకతీతంగా అందరిలో పరస్పర గౌరవ భావం ఏర్పడుతుంది. తమ పదవీ కాలం ముగిసి సభను వీడుతున్న సభ్యులకు నేను ఒక్కటి చెప్పాలనుకుంటున్నా. రాజకీయాల్లో ఎప్పుడు ముగింపు ఉండదు. మీ అనుభవాలు,



మీ సేవలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది.’, ప్రధానమంత్రికొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచనహెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుల నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. వీరంతా తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలోనే గడిపారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌కు వీడ్కోలు తెలిపారు. సౌమ్యు డు, మృదుభాషి అయినా కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు. విరామ కూడా హరివంశ్ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, జాతీయ ప్రాముఖ్యం గల అం శాలపై యువతతో మమేకమయ్యారని గుర్తు చేశారు.

### తెలంగాణ శాసనసభ నుంచి

## బీఆర్ఎస్ వాకౌట్



**హైదరాబాద్, మార్చి 18:** తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా మూసీ నది ప్రాజెక్ట్‌పై తీవ్ర చర్చ జరిగింది. మూసీ పేరిట దోపిడీ జరుగుతోందంటూ సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. ‘మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. ప్రాజెక్ట్ పేరుతో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం. ఆ దోపిడీకి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం’ అని కేటీఆర్ స్పష్టం చేశారు. డీపీఆర్ లేదని ఎండీ చెప్పారని, కానీ ప్రభుత్వం ఉందని చెబుతోందని ఆరోపించారు. పేదవాళ్లపై ప్రేమను ఒలకబోస్తున్నారని మాజీ మంత్రి అన్నారు. వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చేశారంటూ మండిపడ్డారు.ఈ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ‘డీపీఆర్ తయారైందని ఎండీ నరసింహారెడ్డి స్పష్టంగా చెప్పారు.




## రింగ్ మాస్టర్లుగా అధికారులు

### కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 18:** ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి?’ అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. ‘కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు’ అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విరుచుకుపడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ‘అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను’ అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై సభలో మంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.






# గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై బడ్జెట్లో 25 వేల కోట్లు కేటాయించాలి.

**-తెలంగాణ గిరిజన సంఘం హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి వీరన్న నాయక్, పి శ్రీకాంత్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**




హనుమకొండ జిల్లా మన మహతి న్యూస్ మార్చి 18

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దళితులు, గిరిజనుల ఓట్లే ప్రధానమని అన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో దళితులు గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు.అందుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను గ్యారెంటీ కార్డుగా ఉపయోగించి చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. గిరిజనులకు 15 రకాల వాగ్దానాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు. గత రెండేళ్ల బడ్జెట్లో గిరిజనులకు కేటాయించిన 30 వేల కోట్లలో కేవలం 4 వేల కోట్లు కూడా ఖర్చు చేయకుండా మిగిలిన వేలకోట్ల నిధులను దారిమల్లించిందని విమర్శించారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న 2026-27 రాష్ట్ర బడ్జెట్లో గిరిజన వాగ్దానాలకు ఇచ్చిన హామీల అమలుకై 25 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నిధులను అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో సుమారు లక్ష కుటుంబాలు ఉన్నందున 12,000 కోట్లు అవసరమవుతాయన్నారు. సమ్మక్క సారక్క గ్రామీణ అభివృద్ధి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి గిరిజన గూడెం, తండాల గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ప్రత్యేక నిధి కింద ఇస్తామన్నారు, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 5727 గిరిజన గ్రామ పంచాయతీలకు 1573 కోట్లు కేటాయించాల్సి ఉంటుందన్నారు .గిరిజనులకు మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఒక్కో కార్పరేషన్. కు 500 కోట్లతో చొప్పున 1500 కోట్ల రూపాయలు ప్రతి ఏటా కేటాయిస్తామన్నారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి 5 జిల్లాల్లో ఐటీడీఏలను ఏర్పాటు చేసి ఒక్కో దానికి రూ.500 కోట్లు చొప్పున ఏడాదికి 2500 కోట్లు, ప్రస్తుతం ఉన్న మూడు ఐ టి డి ఏ లను కలుపుకుంటే మరో 1500 కోట్లు మొత్తం 4 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాజ్యోతి పథకం ద్వారా పదో తరగతి పాస్ అయితే 10వేలు, ఇంటర్ కు 15వేలు, గ్రాడ్యుయేట్ కు 25వేలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కు 1 లక్ష, ఆపైన చదువులకు 5 లక్షలు ఇస్తామన్న హామీకి ఒక్క ఏడాదిలోనే 3 వేల కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది, గిరిజనులకు ఇచ్చిన అసైన్డ్ భూములను కాపాడి గిరిజనులకే హక్కులు కల్పిస్తామన్నారు. ఎక్కడైనా అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుంటే 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇస్తామన్నారు. రాష్ట్రంలో గిరిజనుల సాగులో ఉన్న ఏడు లక్షలకు పైగా పోడు భూములకు హక్కులు కల్పిస్తామన్నారు. అందుకు సరిపడా నిధులు ఇవ్వాల్సి ఉంటుంది. వీటన్నిటికీ నిధులు కేటాయించేందుకు మార్చి 20 న ప్రవేశపెట్టే 2026-27 బడ్జెట్లో నిధులను కేటాయించకుంటే గిరిజనుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బానోత్ జగన్ భూక్య తిరుపతి భూక్య స్వరూప రాయపూరి సారయ్య భూక్య సిద్దు భూక్య లాలు ప్రభాకర్ ధరావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. వీరన్న నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ గిరిజన సంఘం

## గ్రామ సర్పంచ్ గుగులోతు వినోద రవీందర్ నాయక్ భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి.



వరంగల్ జిల్లా మార్చ్ 18 న్యూస్

వాతావరణ శాఖ వారి రిపోర్ట్ ప్రకారం భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున,
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులందరు,భారీ వర్షాల గురించి మీ గ్రామాల్లో తెలుపుతూ అందరిని అలర్ట్ గా ఉంచండి ముఖ్యంగా మొక్క జొన్నలు అరబోసిన రైతులు తప్పనిసరిగా వాటిపై టార్పాలిన్ కవర్ కప్పుకోవాలి, ఇతర రైతులు వారి పంట నష్టం రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేసుకోవాలని అందరు అలర్ట్ గా ఉండండి గుగులోత్ వినోద రవీందర్ నాయక్ పెద్ద తండ సర్పంచ్ ఉపసర్పంచ్ గ్రామ ప్రజలందరికీ మండల జిల్లా ప్రజలందరికీ ముందు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఘనంగా ఉగాది సంబరాలు

**- ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు**

మన మహతి న్యూస్, ఖమ్మం:

ఖమ్మం ముస్తఫా నగర్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ త్రీ లోటస్ బ్రాంచ్‌లో ముందస్తుగా ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థులను శ్రీ చైతన్య సంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మేడం, శ్రీధర్ సార్, డిజిఎం చేతన్ మాథుర్ సార్, ప్రిన్సిపల్ శ్రీదేవి మేడం, ప్రీ ప్రైమరీ ఇంచార్జీ తన్వీర్,ప్రైమరీ ఇంచార్జ్ వినీత అభినందించారు.పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొని విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఉగాది సంబరాలను జరుపుకున్నారు.

# ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుపై ప్రత్యేక దృష్టి - - డీసీసీ సమావేశంలో నిర్ణయం






మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చి 18:

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుకు సంబంధించి ప్రత్యేక బ్యాంకర్ల (డీసీసీ) సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధ్యక్షత వహించారు.
సమావేశంలో ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా వివిధ యూనిట్ల స్థాపనపై కార్యాచరణను సమగ్రంగా చర్చించారు. యాక్షన్ ప్లాన్ అమలులో బ్యాంకులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.
ఈ పథకం కింద:రూ. 1 లక్ష విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన యూనిట్లు 90% సబ్సిడీతో అందించబడుతున్నాయి. జొమాటో, స్విగ్గి, ర్యాపిడో వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో గిగ్ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు.రూ. 3 లక్షల విలువ గల గూడ్స్/ప్యాసింజర్ త్రీ వీలర్ యూనిట్లు 70% సబ్సిడీతో మంజూరు చేయబడతాయి. రూ. 3 నుండి 7 లక్షల మధ్య విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు 60% సబ్సిడీతో అందించబడతాయి. ఈ పథకాల ద్వారా ముఖ్యంగా ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఉందని తెలిపారు. అలాగే షెడ్యూల్డు కులాల రైతులు సోలార్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
జిల్లాకు మొత్తం 215 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 106 త్రిచక్ర వాహనాలు, 22 సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయడంలో బ్యాంకర్లు చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు.అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించగా, బ్యాంకులు వాటిని వేగంగా పరిశీలించి రుణాల మంజూరు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కె. బాబు మోజెస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి. శివ ప్రసాద్‌తో పాటు ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, పీఎన్‌బీ, టీజీవీబీ తదితర బ్యాంకుల జిల్లా ప్రతినిధులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ముడుమాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో.ఘనంగా ఉగాది వేడుకలు



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలంలోని ముడుమాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేడు ఉగాది పర్వదినం సందర్భంగా బుధవారం. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకలలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి, ఉగాది పచ్చడి సేవించి ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి,రవికుమార్, ఆస్మా నిషాత్,వాలంటీర్ శిరీష, సర్వీస్ పర్సన్స్ సోఫీ,శివమ్మ మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ,సురేఖ,నర్సమ్మ,హఫీజ మరియు గుడేబల్లూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రామకృష్ణ తదితరులు. పాల్గొన్నారు.

# దేవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ





మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, మార్చి 18: మాజీ హోమ్ మంత్రి, రాజ్యసభ సభ్యులు దేవేందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయన నివాసంలో ఘనంగా శుభాకాంక్షల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగారం ప్రాంతానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మల్లేష్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు నక్క కిషోర్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో నిండిన దీర్ఘాయుష్షు పొందాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కరెంటు తీగలు.



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా** మక్తల్ మున్సిపాలిటీ టౌన్‌లో 9.వ వార్డులో ప్రాణాలకు ముప్పు ఉన్న ప్రమాదకర పరిస్థితి కళ్లకు కనిపిస్తున్నప్పటికీ, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఎందుకు గుర్తించి సమస్యను పరిష్కరించలేదో ప్రశ్నలు వస్తున్నాయి. 9.వ వార్డు కౌన్సిలర్ ప్రస్తుతం మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నప్పటికీ, ఈ సమస్యను ఎందుకు పట్టించుకోలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సమస్య ప్రామిస్ హాస్పిటల్ పక్కన, రైస్ మిల్ పక్కన, మెయిన్ రోడ్డుపై ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చే జంపర్లు పూర్తిగా కిందికి వేలాడుతూ ఉండటంతో, ఒక వ్యక్తి నిలబడి చేతిని పైకి లేపినా ప్రాణాపాయం కలిగే పరిస్థితి ఉంది. బండ్లపై వెళ్తున్న వారు అనుకోకుండా తాకినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది.
ఇలాంటి ప్రమాదకర పరిస్థితి ఉన్నప్పటికీ, ఇది ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ నిర్లక్ష్యమా లేక గుత్తేదారుడి నిర్లక్ష్యమా అనే ప్రశ్నలు వస్తున్నాయి. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను ఎందుకు గుర్తించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ లేదా గుత్తేదారుడా, లేక పాలకులా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..**

# బస్ స్టాండ్ లో దివ్యాంగ శక్తి పథకాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఏపీ ఆర్గానిక్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్



మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 19

కూటమి ప్రభుత్వం కొత్త పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది దివ్యాంగ శక్తి' పథకాన్ని కూటమి నేతలతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో 11.16లక్షల మంది దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించింది.దివ్యాంగ శక్తి పథకంకు 40.శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉండేవారు అర్హులు.పల్లె వెలుగు,అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వారు ఉచితంగా ప్రయాణించొచ్చు.అల్ట్రా డీలక్స్ అంతర్ రాష్ట్ర సర్వీసులు తదితర వాటిల్లో 50.శాతం రాయితీపై ప్రయాణ సౌకర్యం ఉంటుంది.
వందశాతం మానసిక రోగులు,అంధత్వం ఉన్నవారితోపాటు ఎస్కార్ట్ గా వచ్చే వారు కూడా ఉచితంగా బస్సులో ప్రయాణించొచ్చు.అంధులతో పాటు ఆర్థో,మూగ,చెవిటి,లెప్రసీ మానసిక వ్యాధిగ్రస్థులు,దీర్ఘకాలిక రోగులు,తలసీమియా బాధితులు ఇలా 21. కేటగిరీల్లో ఉన్నవారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అవకాశం ఉంటుంది.
ఉచిత బస్సు ప్రయాణం పాస్‌లు పొందాలంటే ఆర్టీసీ అధికారులను సంప్రదించాలి.
సదరం ధ్రువీకరణ తప్పనిసరి అందులో 40.శాతం, అంతకుమించి ఉండాలి.
ఇతరత్రా ధ్రువపత్రాలు అందిస్తే పాస్ మంజూరు చేస్తారు.
ఆన్‌లైన్ ద్వారానూ పొందొచ్చు బస్సులను సులువుగా ఎక్కేందుకు స్టాండ్ లలో ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్
ఆర్టీసీ డిఎం,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



**పాల్వంచ** పట్టణం 38వ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఉగాది శుభాకాంక్షలు మన మహతి న్యూస్ ప్రతినిధి(బి.వి.ఎస్.ఎన్.మూర్తి) పాల్వంచ: పాల్వంచ పట్టణం 38వ డివిజన్ ప్రజలకు ఈ పవిత్ర ఉగాది పండుగ సందర్భంగా అందరి జీవితాల్లో కొత్త సంవత్సరం అనేక శుభప్రదాలతో ప్రారంభమైనట్టు ఉండాలని,డివిజన్ ప్రజలందరూ సంతోషం,సమృద్ధి,ఆరోగ్యం ,శాంతి,ఐశ్వర్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నాను.ఉగాది పంచాంగం ప్రకారం ఈ సంవత్సరం మీకు అనేక మంచి అవకాశాలు, విజయాలు,కుటుంబ సుఖశాంతులు తీసుకొస్తుందని ఆశిస్తున్నాను.మన పాల్వంచ పట్టణం 38వ డివిజన్ ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం ఎల్లప్పుడూ మీ పక్కనే నిలబడి,మీ సమస్యలు పరిష్కరించడానికి,మీ సౌకర్యాల కోసం కృషి చేస్తున్నానని మరోసారి గుర్తు చేస్తున్నాను.రోడ్లు,నీటి సరఫరా,డ్రైనేజీ,ఆరోగ్య సేవలు,పిల్లల విద్య అన్ని విషయాల్లో మీకు మద్దతుగా ఉంటా నని తెలుపుతున్నాను.మన డివిజన్ మరింత ముందుకు సాగి,అందరూ సంతోషంగా ఉండేలా కలిసి పనిచేద్దాం అని డివిజన్ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ తెలియజేశారు.

# సీసీ రోడ్లకు 1.55 కోట్ల రూపాయలను మంజూరు చేసిన డీకే అరుణమ్మ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ నియోజకవర్గం లోని నర్వ,ఉట్కూర్,మక్తల్,మాగనూర్ మరియు కృష్ణా మండలాలకు యం.జి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్లు వేయడానికి అడిగిన వెంటనే 1,55,00,000/- కోటి యాభైఐదు లక్షలు రూపాయలను మంజూరుచేయించిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ఇట్టి పనులను వీలైనంత త్వరలో 25-03-2026 లోపల.పూర్తి చేయించాలని,పూర్తయిన సీసీ రోడ్లకు వెంటనే నిధులు విడుదల చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చిన మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మక్తల్ నియోజక వర్గంలోని ఏడు మండలాలకు కలిపి సీసీ రోడ్లు వేయడానికి రెండు కోట్ల రూపాయలకు పైగా విడుదల చేసిన జేజమ్మ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి



# ప్రధానమంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవాన్ని. విజయవంతం చేయండి

**బీజేపీ రాష్ట్ర నాయకులు బి కొండయ్య**

**మన మహతినేసి ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.గ్రామీణ స్థాయి యువకులకు మానసిక ఉల్లాసన్ని మరియు క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే లక్ష్యంతో దేశం మొత్తం పైన అన్ని మండల కేంద్రాల్లో క్రికెట్, వాలీబాల్, ఖోఖో మరియు ఖబడ్డీ నిర్వహించడానికి మన దేశ ప్రధాని నరేంద్రమోడీ సంసాద్ ఖేల్ ప్రోగ్రాం ను తీసుకోవడం జరిగిందని కొండయ్య అన్నారు. క్రిష్ణ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప అధ్యక్షతన పత్రికా సమావేశన్ని నిర్వహించిన వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9 నుండి ప్రారంభం అయినా ఈ కార్యక్రమం 24 వరకు క్రీడా కారులు క్యూ ఆర్. కోడ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని ఏప్రిల్ 9 నుండి 24 వరకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతిలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన వారిని తాలూకా జిల్లా స్థాయికి పంపడం జరుగుతుంది. అన్నారు. ఈ ప్రోగ్రాం సమన్వం చేయడానికి,,ఖబడ్డీ ఆటకు,,కు గాను 1.జెగ్గిలి ఉసెనప్ప గుడెబల్లూరు 9133525823.ని,,క్రికెట్ ఆటకు,, 2 సచిన్ బట్ క్రిష్ణ 7676923324 ని,,ఖోఖో ఆటకు,, జి శ్రీనివాస్లు ఖందొడ్డి 9391572911గారిని మరియు,, వాలిబాల్ ఆటకు,, దండు రాఘవేంద్ర ముడుమాల్ 9000241469 క్రిష్ణ మండల పరిధిలోని గ్రామాల క్రీడా కారులు సంప్రదించాలని అన్నారు.



# ప్రభుత్వం జిల్లా క్రీడా అధికారి పై చర్యలు తీసుకోవాలి. పి.ఈ.టి బి గోపాలం

**మన మహతి న్యూస్ ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా లోని 13 మండలాలలో ఈ నెల 13 నుండి 17 వరకు, తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలో 4వ తరగతి లో ప్రవేశం కొరకు, ఫిబ్రవరి 26 నుండి మార్చి 12 వరకు బాల బాలికలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న బాల బాలికలకు మండల స్థాయి లో ఎంఈఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పీడీ, పీఈటీల కమిటీ ఏర్పాటు చేసి ,వారి ద్వారా క్రీడా పాఠశాలకు సంబంధించిన 9 క్రీడ అంశాలలో ఎంపికలు నిర్వహించి, ప్రతిభ కనపరిచిన మెరిట్ ఆధారంగా 10 మంది బాలికలను, 10మంది బాలురను ఎంపిక చేసి, ఎంపికైన బాలబాలికలకు 9 క్రీడ అంశాలలో అవగాహన కల్పించుటకు వారం రోజులు మెరుగైన శిక్షణ ఇచ్చి, ఎం ఈ ఓ .సంతకం చేసి జిల్లా స్థాయి ఎంపికలకు పంపాలన్నది నిబంధన. మక్తల్ మండలంలో ఈనెల 17 వరకు క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు ఎంపికలు నిర్వహించలేదు. ఏ మండలంలో నిర్వహించిన దాఖలాలు లేవు. ఇదేనా నూతన క్రీడా పాలసీ విధానం, ఎందుకు ఇంత నిర్లక్ష్యం. జిల్లా క్రీడల అధికారి ఈ నెల 12న ఒక మెసేజ్ ద్వారా మండలంలో 20 మంది బాలికలు 20 మంది బాలురు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటేనే మండల స్థాయి ఎంపికలు నిర్వహిస్తామని పెట్టారు. ఈ నిబంధన క్రీడా సర్క్యులర్ లో లేదు కదా, మీ సొంత నిర్ణయము నడవదు కదా, మండల స్థాయి ఎంపికలో ఒక్కరు , పదిమంది, 40 మంది పాల్గొన్న ఎంపికలు నిర్వహించి 10 మార్కుల నుండి మెరిట్ ప్రకారంగా జిల్లాకు పంపాలి ఇది నిబంధన, అలాగే బాల బాలికలకు 9 క్రీడ అంశాలలో ఈ క్రీడ ఇలా ఉంటుందని అవగాహన కలుగుతుంది. అవగాహన కల్పించకుండా డైరెక్ట్ గా జిల్లా ఎంపికలకు ఎలా పంపుతారు. అసలు విషయం:-క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు మండల ఎంఈఓ ద్వారా సర్క్యులర్ తయారు చేయించి, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు అన్ని ప్రాథమిక పాఠశాలలకు పంపాలి. అసలు విషయము ఎంఈఓ కు క్రీడా పాఠశాలకు సంబంధించి ఎలాంటి సర్క్యులర్ అందలేదు. ఫోన్ చేయలేదు, కలవలేదు. ఫిబ్రవరి 26 నుండి ఆన్లైన్ దరఖాస్తు ప్రారంభమైన 14 రోజుల తర్వాత ,ఈ నెల 12న ఎంఈఓ కి మెసేజ్ ద్వారా డైరెక్ట్ గా జిల్లా స్థాయి ఎంపికలకు పంపుతామని మెసేజ్ పెట్టారు.సమాచార లోపం వలన ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించకపోవడం వలన కేవలం మక్తల్ మండలంలో 9 మంది బాలురు ,5 మంది బాలికలు మాత్రమే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. మాగనూరు 8 , కృష్ణ 6, ఊట్కూరు 2, నర్వ 1. జిల్లా మొత్తం 47 మంది బాలురు, 46 మంది బాలికలు మొత్తం 93 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోని 13 మండలాల నుండి 130 మంది బాలికలు ,130 మంది బాలురు మొత్తం 260 మంది జిల్లా ఎంపికలో పాల్గొనాలి. క్రీడలపై అవగాహన లేని జిల్లా క్రీడల అధికారి ఉండడము మూలంగా ,సమాచార లోపం కారణంగా ,నిర్లక్ష్యంగా వ్యవహరించుట వలన, జిల్లాలోని అన్ని మండలాల గ్రామీణ ప్రాంతాలలోని స్టామినా కలిగిన క్రీడా ఆణిముత్యాలకు , పేద విద్యార్థులకు అన్యాయం జరిగింది.జిల్లా కలెక్టర్ ,రాష్ట్ర ప్రభుత్వము జిల్లా క్రీడల అధికారిపై చర్య తీసుకోవాలని కోరుచున్నాము. గత సీఎం కప్ క్రీడలలో కూడా చాలామంది క్రీడాకారులు ,జిల్లా క్రీడల అధికారి నిర్లక్ష్య కారణంగా రాష్ట్రస్థాయికి క్రీడలకు వెళ్లలేక పోయారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.గత 25 సంవత్సరాల నుండి మక్తల్ నియోజకవర్గం నుండి76 మంది బాలబాలికలను క్రీడా పాఠశాలలకు పంపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నూతన క్రీడా పాలసీ ద్వారా, క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందిన బాల బాలికలకు కోచ్ లు ద్వారా వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయి, ఒలంపిక్ క్రీడలలో రాణించే విధంగా తయారు చేయాలన్నది ప్రభుత్వ ఆశయం, అన్ని అర్హతలు కలిగిన కోచులను పర్మనెంట్ జిల్లా క్రీడల అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. బి .గోపాలం విశ్రాంత పీఈటి మక్తల్.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఘనంగా ఉగాది సంబరాలు

**- ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు**






**మన మహతి న్యూస్, ఖమ్మం:**
శ్రీ చైతన్య ఖమ్మం ఫోర్ బ్రాంచ్‌లో ముందస్తుగా ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను శ్రీ చైతన్య సంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మేడం, శ్రీధర్ సార్, డీజీఎం చేతన్ , ప్రిన్సిపల్ రవి సార్ , కోఆర్డినేటర్ గౌతమి మేడం , పి పి టి ఇంచార్జ్ స్వాతి మేడం ,అభినందించారు.పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొని విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఉగాది సంబరాలను జరుపుకున్నారు.

# మక్తల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు రకరకాల వంటలను వండి, ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమానికి మక్తల్ మున్సిపల్ ఛైర్మన్ వాకిటి మానస హనుమంతు, వైస్ ఛైర్మన్ శైవీ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, వంటలను రుచి చూసి విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు.

# నాగారంలో వైభవంగా ప్రభుత్వ 'దావత్-ఎ-ఇఫ్తార్'



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, మార్చి 18**




పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న 'దావత్-ఎ-ఇఫ్తార్' వేడుకలు నాగారం మున్సిపాలిటీలో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. జీహెచ్ఎంసీ వార్డు-5 పరిధిలోని ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

సోదరభావాన్ని చాటిన ఇఫ్తార్ విందు

నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ హరిబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందును ఆస్వాదించారు. ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం వారు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.అందరి పండుగ.. మన పండుగఈ సందర్భంగా ముప్పు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ పండుగ క్రమశిక్షణకు, త్యాగానికి మరియు సోదరభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని మతాల ఆచారాలను గౌరవిస్తుందని, ప్రభుత్వం అధికారికంగా ఇఫ్తార్ విందులు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. బండారి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, ముస్లిం సోదరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, సతీష్ గౌడ్లతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం అందరూ కలిసి విందులో పాల్గొని మతాతీత సోదరభావాన్ని చాటుకున్నారు

# తెలంగాణలో బంజారాలకు కాంగ్రెస్ అన్యాయం

**ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆవేదన....**

**కాంగ్రెస్ పార్టీకి బంజారాల హెచ్చరిక....**

**వరంగల్ జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**



తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షలకుపైగా జనాభా కలిగిన బంజారాలు రాష్ట్రంలో రాజకీయాలనూ తారు మారు చేసే చైతన్యం కలిగి ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో బంజారాలు ముఖ్యమైన పాత్ర పోషించారని స్వయంగా ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి తెలియజేసిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అయినప్పటికీ, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) ఇటీవల ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీలో బంజారాలకు చెందిన ఒక్క ప్రతినిధికి కూడా స్థానం కల్పించకపోవడం సమాజానికి తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.బంజారా సమాజం ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ, పార్టీ విజయాల్లో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో బంజారా ఓటర్లు, నాయకులు, కార్యకర్తలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించారని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని సభలలో తెలియజేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అలాంటి సమాజాన్ని పక్కన పెట్టడం అనేది కేవలం ఒక నిర్ణయం మాత్రమే కాదు, అది ఒక పెద్ద సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం అని భావించవచ్చు.ఇది మాత్రమే కాకుండా, రాష్ట్రంలో మంత్రి పదవుల విషయంలో కూడా బంజారా జాతికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల సమాజం ఇప్పటికే ఆవేదనకు కారణమైంది. ఇప్పుడు ఏఐసీసీ స్థాయిలో కూడా కోఆర్డినేషన్ కమిటీలో ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల బంజారా సమాజం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది.ముప్పై 30 లక్షల జనాభా కలిగిన బంజారా జాతికి రాజకీయంగా గుర్తింపు ఇవ్వకపోవడం, వారి కృషిని గౌరవించకపోవడం, సమాజంలో అసమానతలకు దారితీస్తున్నది. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ప్రతికూల పరిస్థితులను తీసుకువస్తుంది.మేము ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున ఆవేదనను వ్యక్తం చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో పరిగణించి వెంటనే బంజారా జాతికి మంత్రి మండలి లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము.లేకపోతే, ఇటువంటి నిర్ణయాలు భవిష్యత్తులో రాజకీయ పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నాము. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బంజారాల హక్కుల కోసం పోరాడటానికి ఎల్లవేళల సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాము.ఇట్లు,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంతెలంగాణ రాష్ట్ర కమిటీఅధ్యక్షుడు: మోహన్ సింగ్ప్రధాన కార్యదర్శి: బన్సి నాయక్...

# మొక్కలు నాటిన ఐక్య తల్లిదండ్రుల సంఘం పర్యావరణ పరిరక్షణ విభాగం




**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
లక్ష్మీదేవి పల్లి మండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బికారి తండలో ఐక్య తల్లిదండ్రుల సంఘం పర్యావరణ పరిరక్షణ విభాగం జిల్లా చైర్మన్ వేణు మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో పూల మొక్కలు నాటించారు. కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు రాజేష్ అధ్యక్షతన నిర్వహించగా, వేపల గడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ నునావత్ సేవా కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఖూూా రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్,"ాుజుజ రాష్ట్ర కోశాధికారి దీ. చందర్, సహోధ్యక్షులు నైనారపు సీతారాములు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ సేవా కుమార్ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించగా, మారుతి రత్నాకర్ మొక్కలను సంరక్షించడం పిల్లల బాధ్యతగా పేర్కొన్నారు. రాజేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి దాన్ని పెంచాలని సూచించారు.
అనంతరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉయ్యాలను సర్పంచ్ శివకుమార్ ప్రారంభించారు.
కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు పితృ వియోగం.

**- పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి, నాను నాయక్,**

**మహబూబాబాద్ జిల్లా 18 న్యూస్**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చా నాయక్ (95) మరణించగా వారి రెండవ రోజు పూల మాల వేసి నివాళులర్పించిన మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకుడు నాను నాయక్, సోము నాయక్, మరియు ముఖ్య నాయకులు నివాళులు అర్పించారు. హుస్సేన్ నాయక్ ను కలిసి ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చిన మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ఏనుగుల రాకేష్ రెడ్డి, నాను నాయక్, సోము నాయక్, మొదలైన ముఖ్య నాయకుల





# గీతంలో ముగిసిన పౌర రక్షణ వాలంటీర్ల శిక్షణ

**విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు గుర్తింపు కార్డు, ప్రశంసా పత్రాల ప్రదానం.**






**సంగారెడ్డి,మార్చ్ 18,మన మహతి న్యూస్ :**హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన పౌర రక్షణ వాలంటీర్ల శిక్షణా కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల సహకారంతో, తెలంగాణ అగ్నిమాపక విపత్తు స్పందన అత్యవసర ౮ పౌర రక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.వైమానిక దాడులు, రసాయన సంఘటనలు, అణు ధార్మికత పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల వంటి అత్యవసర పరిస్థితులలో సమర్థవంతంగా స్పందించడానికి అవసరమైన నైపుణ్యాలను ఈ ఆచరణాత్మక శిక్షణ ద్వారా ఇందులో పాల్గొన్న విద్యార్థులకు అందించారు. సహాయక చర్యలు, అగ్నిమాపక పద్ధతులు, ప్రథమ చికిత్స, జన సమూహ నిర్వహణ, సహాయక సామగ్రి పంపిణీలో అనుసరించాల్సిన వ్యూహాలపై వాలంటీర్లు ఆచరణాత్మక శిక్షణ పొందారు. సంక్షోభ పరిస్థితులలో సువ్యవస్థితమైన, సకాలంలో స్పందించేలా తీర్చిదిద్దడంతో పాటు పోలీసు శాఖ, అగ్నిమాపక సేవలు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) వంటి కీలక అత్యవసర ప్రతిస్పందన సంస్థలతో సమన్వయం చేసుకునేందుకు కూడా విద్యార్థి స్వచ్ఛంద సేవలకు మార్గదర్శనం చేశారు.తక్షణ సహాయం అందించగల శిక్షణ పొందిన కమ్యూనిటీ వాలంటీర్ల బలమైన నెట్ వర్కును నిర్మించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని, తద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడటానికి, నష్టాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని శిక్షణను పర్యవేక్షించిన ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన గీతం విద్యార్థి స్వచ్ఛంద సేవకులకు, జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా విలువైన గుర్తింపు కార్డు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ విశిష్టమైన, ప్రభావవంతమైన శిక్షణా కార్యక్రమంలో భాగమైనందుకు గీతం విద్యార్థులు ఒకింత గర్వాన్ని, సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని మార్చి 12న గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సంగారెడ్డి జిల్లా అగ్నిమాపక శాఖాధికారి బి.నాగేశ్వరరావు, పటాన్ చెరు అగ్నిమాపక శాఖాధికారి కె.వి. నాగేంద్ర, ఇతర అధికారుల, సిబ్బంది సమక్షంలో లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే.

# సంగారెడ్డి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



**సంగారెడ్డి, మార్చ్ 18,మన మహతి న్యూస్ :**.సంగారెడ్డి నియోజకవర్గం మరియు జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.తెలుగు నూతన సంవత్సరాది అయిన ఉగాది పర్వదినం ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు నింపాలని, రైతులకు పంటలు బాగా పండాలని, యువతకు మంచి అవకాశాలు కలగాలని ఆయన కోరుకున్నారు. ప్రజలందరూ ఐక్యంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టు బడి ఉంటానని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ ఉగాది పర్వదినం అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# విసన్నపేట ఇండియన్ బ్యాంకులో మహిళా మండలి 50-గ్రూపుల లో 50-లక్షల సొమ్ము గోల్మాల్

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విసన్నపేట న్యూస్,మార్చి. 19**




విస్సన్నపేట ఇండియన్ బ్యాంకులో మహిళా మండలి 50.గ్రూపుల లో 50.లక్షల సొమ్ము స్వాహా అయినట్లు వెల్లడి ఏపీఎం,రామకృష్ణ,సీసీ మౌనిక, విస్సన్నపేట ఇండియన్ బ్యాంకు శాఖ అధికారులు కుమ్మక్కై 50,లక్షలు,గోల్మాల్ చేశారు అంటూ ఆరోపణలురెడ్డిగూడెం మండలం ముచ్చునపల్లి గ్రామంలో మహిళా మండలి 50.గ్రూపుల్లో డబ్బులు సుమారు 50.లక్షల రూపాయలు విస్సన్నపేట ఇండియన్ బ్యాంకు శాఖ నుంచి మహిళా మండలి సభ్యులకు తెలియకుండా సిసి బత్తుల మౌనిక,రెడ్డిగూడెం ఏపిఎం రామకృష్ణ ,మరొక సీసీ సహాయంతో భారీగా దోపిడి చేసినట్లు వెల్లడిచిన్న సంతకం తేడా వస్తేనే డబ్బులు ఇవ్వని బ్యాంకు వాళ్లు సీసీలతో ఏపీఎంతో కుమ్మక్కై డ్వాక్రా లక్షల రూపాయల సొమ్మును దోచారు కాయ కష్టం చేసి మహిళా మండలి సభ్యులు పొదుపు చేస్తుంటే బ్యాంకు అధికారులతో కుమ్మక్కై అధికారులు దోపిడీ చేస్తున్నారుతమకు న్యాయం చేయాలని కట్టిన డబ్బులు తమకు సంబంధించిన 50.డ్వాక్రా గ్రూపులలో అమౌంట్ ఉండాలని డ్వాక్రా గ్రూపు సభ్యులు విస్సన్నపేట ఇండియన్ బ్యాంకు శాఖ ముందు ఆందోళన చేశారుతెలుగుదేశం పార్టీ నాయకులు రాజా మాట్లాడుతూ బాధితులు ఖాతాలో అమౌంట్ వచ్చేలాగా చూడాలని బాధితులకు న్యాయం చెయ్యాలి కోరుతున్న బాధితులు అమౌంటు తీసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి వివరాలు మరో సంచకలో దివ్యాంగ శక్తి పథకముతో దివ్యాంగులకు ఉగాది కానుక – సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత

# ఘనంగా ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ సంఘ సభ్యుల సమావేశం

**ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ ప్రాంత సంఘ సభ్యులు.**






**మహతిన్యూస్ నిజామాబాద్ మండల ప్రతినిధి మార్చి 19:-** మార్చి 15వ తేదీ ఆదివారం రోజు మహారాష్ట్రలోని ముంబై నగరంలో ఆర్.టి.ఐ చట్టం 2005 పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ సంఘానికి చెందిన సంఘ సభ్యుల సమావేశం విజయవంతం కావడం జరిగిందని, ఈ యొక్క ఆర్టీఐ చట్టం 2005 అవగాహన కార్యక్రమం లో పాల్గొనడానికి భారత దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ కి చెందిన అన్ని రాష్ట్రాల సంఘం సభ్యులు పాల్గొని ఈ యొక్క ఆర్టిఐ చట్టం 2005 అవగాహన కార్యక్రమాన్ని, ఆర్ టి ఐ, హ్యూమన్ రైట్స్ ఆక్టివిటీస్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ కామేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం అభినందించదగ్గ విషయమని, మరియు కామేష్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ ఆక్టివిటీ అసోసియేషన్ తరపున తాము అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు ఆర్టీఐ చట్టం 2005 పై నిర్వహిస్తున్నామని సందర్భంగా, ఆర్ టి ఐ హ్యూమన్ రైట్స్ ఆక్టివిస్ట్ అసోసియేషన్ తెలంగాణ ప్రాంతానికి చెందిన నిజామాబాద్ మెదక్ హైదరాబాద్ తదితర జిల్లాలకు చెందిన ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ సంఘ సభ్యులు, మరియు హ్యూమన్ రైట్స్ ఆక్టివిస్ట్ అసోసియేషన్ సౌత్ ఇండియా చైర్మన్ ఆల్ఫా కృష్ణ తదితరులు. ఆర్ టి ఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ కామేష్ కి మరియు మార్చి 15వ తేదీ రోజు మహారాష్ట్ర రాష్ట్రంలోని ముంబై నగరంలో ఘనంగా జరిగిన ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిటీ అసోసియేషన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆయా జిల్లాలలోని ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ సభ్యులు తమ శుభాభినందనలు తెలియచేసినట్లు ఆర్టిఐ హ్యూమన్ రైట్స్ ఆక్టివిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి వినోద్ కుమార్ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్!







**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఇబ్రహీంపట్నం న్యూస్,మార్చి. 19**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉగాది కానుకగా ఎంతో ప్రతిష్టాత్మకంగా వికలాంగుల ఉచిత బస్సు కార్యక్రమము చేపట్టినారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం బస్టాండ్ నందు వికలాంగుల ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించినారు.దివ్యంగశక్తి పథకం ప్రారంభించిన వారితో బస్సులో ప్రయాణించి, అనంతరం దివ్యంగులకు భోజనాన్ని స్వయంగా అందించిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీకి 100 రోజులు ఉచిత వాటర్ ట్యాంకర్ సేవ.







**సంగారెడ్డి, మార్చి 18, మన మహతి న్యూస్ :** పట్టణ ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరచడానికి వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ముందుకొచ్చింది. ఈ రోజు సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, మున్సిపాలిటీకి 100 రోజుల పాటు ఉచితంగా వాటర్ ట్యాంకర్ సేవలను అందజేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమానికి వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షుడు తోపాజీ అనంత కిషన్ ముఖ్య అతిథిగా హాజరై, సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలు తీరేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ ఛైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఛైర్మన్ షఫీ, కౌన్సిలర్లు వీణా, శ్రీశైలం, రాజు గౌడ్, ప్రసాద్, కిరణ్, అశ్విన్ పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి మా ఇల్లు సభ్యులు బుచ్చిలింగం, రాధా కిషన్, శివకుమార్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ఈ ఉచిత ట్యాంకర్ సేవలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు.

# పట్టపగలు చోరీ కేసు ఛేదన -- నిందితుడిని అరెస్ట్ చేసిన కీసర పోలీసులు

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, మార్చి 18:**



పట్టపగలు తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడిన నిందితుడిని కీసర పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలుసుభాష్ నగర్ కాలనీకి చెందిన ఆరుమళ్ల వెంకట్ రెడ్డి ఈ నెల 16న ఉదయం 9 గంటల ప్రాంతంలో తన భార్యతో కలిసి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టినట్లు గుర్తించి షాక్కు గురయ్యారు. లోపలికి వెళ్లి పరిశీలించగా అల్మారాలో ఉన్న బంగారు ఉంగరాలు, చిన్న గొలుసు, చెవి దిద్దులు (మాటీలు)తో పాటు ఒక రియల్మీ మొబైల్ ఫోన్ మాయమైనట్లు తెలిసింది. వెంటనే కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసుల దర్యాప్తుఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కీసర పోలీస్ ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. సాంకేతిక ఆధారాలు, నిఘా కెమెరాల సహాయంతో కీసర ప్రాంతానికి చెందిన బాల నేరస్థుడు దర్యాగుల జగదీష్ (అలియాస్ సంతోష్, అలియాస్ సంతు)ను బుధవారం అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన సొత్తును పూర్తిగా రికవరీ చేసి, అతడిని కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.ప్రజలకు సూచనలుఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లేటప్పుడు భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాండ్ర మధుకర్



**మన మహతి న్యూస్ భద్రాచలం** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భద్రాచలం పర్యటనలో భాగంగా విచ్చేసిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాండ్ర.మధుకర్.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కరాజ్యాంగ గ్రంధాన్ని బహుమతిగా అందజేశారు. భారత రాజ్యాంగం అమలు చేసే విధంగా కమిషన్ పనిచేస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా గిరిజన ఇంజనీరింగ్ శాఖలో రెగ్యులర్ పదోన్నతులు చేపట్టేలా సిఫారసు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తిరువూరు -- హైదరాబాద్ రూట్‌లో పర్మిట్లు లేకుండా నడుస్తున్న నాగాలాండ్-మణిపూర్ బస్సులు -- స్పందించని అధికారులు

**- ప్రజా ప్రయాణికుల కు ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకొని!**

**చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టాలి!**

**- మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.19

తిరువూరు నుండి హైదరాబాద్‌కు నడిచే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో తీవ్ర నిర్లక్ష్యం బయటపడుతోంది. ముఖ్యంగా నాగాలాండ్, మణిపూర్ రాష్ట్రాలకు చెందిన రిజిస్ట్రేషన్ బస్సులు ఎటువంటి చెల్లుబాటు అయ్యే పర్మిట్లు లేకుండా రోడ్లపై నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ బస్సులు అధిక వేగంతో,సేఫ్టీ నిబంధనలు పాటించకుండా నడపడం వల్ల ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు మరియు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల ఫిట్‌నెస్,డ్రైవర్‌ల పని గంటలు, ప్రయాణికుల భద్రత వంటి




అంశాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నాయని తెలుస్తోంది. మోటార్ వాహనాల చట్టం (మోటార్ వెహికల్స్ యాక్ట్ , 1988) ప్రకారం సరైన పర్మిట్ లేకుండా వాణిజ్య బస్సులు నడపడం చట్టవిరుద్ధం,సెక్షన్ 66 - ప్రకారం పర్మిట్ లేకుండా వాహనం నడపరాదు. అలాగే సెక్షన్ 192 /ఏ ప్రకారం పర్మిట్ లేకుండా నడిపినట్లయితే కఠిన శిక్షలు విధించాల్సి ఉంటుంది.అయినప్పటికీ,ఈ బస్సులు నిర్భయంగా రోడ్లపై నడుస్తుండటం రవాణా శాఖ వైఫల్యాన్ని సూచిస్తున్నదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అందువల్ల,సంబంధిత ఆర్టీవో అధికారులు తక్షణమే స్పందించిపర్మిట్ లేని నాగాలాండ్, మణిపూర్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలిచట్టవిరుద్ధంగా నడుస్తున్న వాహనాలను సీజ్ చేయాలి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలిప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని,ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టి ప్రజా ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కాపాడటం అధికారుల బాధ్యత అని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా తెలిపారు.

# బీసీల సంక్షేమానికి రూ. 20 వేల కోట్లు కేటాయించాలి

హైదరాబాద్ : జనాభా లో 50 శాతం ఉన్న బీసీ లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్ లు అయిపోయాయని అన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లిం చాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకా యిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బ ందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసు కొచ్చారని, ఆ పథకం క్రింద అర్హులైన విద్యా ర్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం



చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్దత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్దత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీ సమస్యల పై కాంగ్రెస్ పార్టీలోని బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

# ఎంపీ పుట్టా మహేశ్ అంశంపై స్పందించిన సీఎం రేవంత్



న్యూఢిల్లీ, మార్చి 18: మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారిం చడానికే ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. 2028లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగవన్నారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమేనని పేర్కొన్నారు.అంతకముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఇటీవల ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని వారికి పరిచయం చేశారు. ఈ పర్యటనలో రేవంత్‌తో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# మూసీ ప్రక్షాళనకు కాదు లక్షన్నర కోట్ల దోపిడీకే మేం వ్యతిరేకం

హైదరాబాద్ : మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరే కిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అసెంబ్లీలో మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై కేటీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. ముఖ్యంగా డీపీఆర్ () తయారీ, కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభి న్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచ ూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు.మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు.ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ



జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని తెలిపారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారు అనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఫైవ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్లు చేయకుండా, ప్రజెంటేషన్ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ హాజరుకాలేదని స్పష్టం చేశారు.మూసీ నదిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ ప్రజల పేరుతో భారీ ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేయాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అస్పష్టతకు నిదర్శనమని విమర్శించారు. మొదట 1,400 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి, ప్రస్తుతం 10,000 ఇళ్లకు పైగా నోటీసులు ఇవ్వడం ఎలా జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో సొంత జిల్లాలోనే ఇళ్లు కూల్చివేస్తున్నా ఉప ముఖ్యమంత్రికి కనీస సమాచారం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, సరైన ప్రణాళిక లేదని, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) లోన్ కూడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ తయారీని 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి అప్పగించారని, ఈ కంపెనీని సింగపూర్, పాకిస్తాన్, భారతదేశంలోని అనేక సంస్థలు బ్యాన్ చేశాయని తెలిపారు. గతంలో ఇదే అసెంబ్లీలో డీపీఆర్ తయారీకి కనీసం 18 నెలలు పడుతుందని చెప్పి, ఇప్పుడు కేవలం రెండు నెలల్లో డీపీఆర్ సిద్ధమైందని చెబుతుండటం అనుమానాస్పదమని అన్నారు. రెండు నెలల్లో అద్భుతంగా డీపీఆర్ తయారు చేసి ఉంటే, దాన్ని ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి శ్రీధర్ బాబు సభలో చెప్పారని, కానీ బ్యాంక్ అధికారులను సంప్రదించగా జనవరి 23 నాటికి ఎలాంటి డీపీఆర్ తమకు అందలేదని, కాబట్టి రుణంపై ఎలాంటి అంగీకారం లేదని స్పష్టం చేశారని తెలిపారు. మార్చి 11న కూడా అదే విషయాన్ని ఏడీబీ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ప్రభుత్వం తన సమాచారాన్ని సరిదిద్దుకోవాలి లేదా కావాలనే ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నదా అనే అనుమానం కలుగుతోందని

# 18 ఏళ్ల నాటి హామీ సాకారం బలిమెల మృతుల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు

హైదరాబాద్ :బలిమెల మృతుల కుటుంబాలకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. ఒడిశాలోని బలిమెల రిజర్వాయర్ వద్ద 2008లో జరిగిన ఘటనలో 32 మంది గ్రేహౌండ్స్ సిబ్బంది, ఓ ఎస్పై ప్రాణాలు కోల్పోగా వారి కుటుంబాలకు డీజీపీ శివధర్‌రెడ్డి ఇళ్ల పట్టాలు అందించారు. దీంతో ఆ కుటు ంబాల 18 ఏళ్ల నిరీక్షణకు తెర పడింది. బలిమెల మృతుల కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇంటి స్థలం కేటాం ఇంచాలని నిర్ణయించిన అప్పటి ప్రభుత్వం 2013లో ఉత్తర్వులు జారీచేసింది. ఆయా బాధిత కుటుంబాలకు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో భూమి కేటాయించగా భూముల వివాదంతో సమస్యలు తలెత్తాయి. దీంతో రేవంత్ ప్రభుత్వం గత అక్టోబరు 18న సమస్యను పరిష్కరిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో బలిమెల బాధితుల సుదీర్ఘ ఎదురు చూపులకు తెరపడినట్లయింది. లాంచీ సిబ్బంది మినహా 33 మంది మృతుల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేశారు. బలిమెల ఘటన జరిగినప్పుడు ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఎస్పైబీ డీఐజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన డీజీపీ హోదాలో ఇళ్లపట్టాలు అందజేయడంతో



ఒకింత భావోద్వేగానికి గుర య్యారు.అత్యంత విషాదకరమైన ఘటన.దేశ అంతర్గత భద్రత చరిత్రలో బలిమెల రిజ ర్వాయర్ ఘటన అత్యంత విషాదకరమైనదిగా నిలిచిపోయింది. 2008, జూన్ 29న ఈ విషా దకర ఘటన చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లోని చిత్రకొండ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో.. గ్రేహౌండ్స్ దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఆపరేషన్ ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో సుమారు 60 మందికి పైగా సిబ్బంది బలిమెల రిజర్వాయి ర్‌ను లాంచీలో దాటుతున్నారు. చుట్టూ కొండలతో నిండి ఉన్న ఆ రిజర్వాయర్ సమీపంలో మావోయిస్టులు ముందస్తు వ్యూహంతో మాటు వేశారు. లాంచీ మధ్యలోకి రాగానే కొండల పైనుంచి ఏకధా టిగా కాల్పులు జరిపారు. మావోయిస్టులు ప్రయోగించిన లైట్ మెషిన్ గన్లు, గ్రెనేడ్ల దాటికి లాంచీ ఒక్కసారిగా నీట మునిగింది. ఈ దారుణ ఘటనలో 32 మంది గ్రేహౌండ్స్ కమాండోలు, ఒక ఎస్పైతో పాటు మొత్తం 38 మంది ప్రాణాలు కోల్పోయారు. నీటిలో చిక్కుకున్న సిబ్బందికి ఎదురుదాడి చేసే అవకాశం కూడా లేకపోవడంతో ప్రాణనష్టం తీవ్రంగా జరిగింది. ఈ ఘటన తర్వాత ప్రభుత్వాలు యాంటీ-నక్సల్ ఆపరేషన్ల వ్యూహాలను పూర్తిగా మార్చేశాయి. నీటి మార్గాల్లో ప్రయాణిం చేటప్పుడు అనుసరించాల్సిన ప్రోటోకాల్స్, కమ్యూనికేషన్ వ్యవస్థలో లోపాలను సరిదిద్దాయి. అమరులైన కమాండోల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జూన్ 29న వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పిస్తారు.

# ఉద్యోగులకు ఆర్టీసీ చేదువార్త ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ రద్దు

హైదరాబాద్ :కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు యాజ మాన్యం చేదువార్త చెప్పింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను ఇకపై ఇవ్వకూడదని యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ం సర్క్యులర్ జారీ చేసింది. ఇక నుంచి ఆర్టీసీ ఉద్యోగులు , వారి జీవిత భాగస్వామి ఫ్యా మిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా యాజమాన్యం నుంచి ఎటువంటి ఇంక్రిమెంట్ అందదు. ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇకపై కొనసాగుతుందని ఆర్టీసీ యా జమాన్యం సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. కాగా, ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేయడాన్ని ఆర్టీసీలో కార్మిక సంఘం ఎస్‌డ బ్ల్యూఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఇది కార్మి కులకు అన్యాయం చేయడమేనని ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు వీరాంజనేయులు అన్నారు. యాజ మాన్యం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసు కొని ఇంక్రిమెంట్‌ను పునరుద్ధరించాలని కోరారు.ఆర్టీసీలో సమ్మె సైరన్.ఇదిలా ఉండగా.



. తెలంగాణలో ఆర్టీసీ ఉద్యోగులు మరోసారి సమ్మెకు దిగేందుకు సిద్ధ మయ్యారు. ఈ మేరకు ఆర్టీసీ యాజమాన్యానికి జేఏసీ నేతలు ఇప్పటికే సమ్మె నోటీసులు ఇచ్చారు. గతేడాది కూడా సమ్మె చేసేందుకు కార్మికులు సిద్ధం కాగా.. ప్రభుత్వ హామీతో వెనక్కి తగ్గారు. ఆ తర్వాత సమస్యలు పరిష్కా రం కాకపోటవంతో మరోసారి సమ్మెకు రెడీ అవుతు న్నారు. ఈ మేరకు ఆర్టీసీ కార్మిక సంఘాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఈసారి ఎలాంటి పరిస్థితుల్లోనూ డిమాండ్లను సాధించుకునే వరకు వెనక్కి తగ్గకూడదని కార్మికులు నిర్ణయిం చుకున్నాయి. అందులో భాగంగా.. రెండ్రోజుల క్రితం ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి సమ్మె నోటీసులు ఇచ్చారు. రెండు వారాల్లోపు ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరిం చకుంటే సమ్మె తప్పదని కార్మిక సంఘాల నేతలు హెచ్చరి ంచారుపూర్తిస్థాయిలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని కార్మికులు గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు. దాంతో పాటుగా.. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను వెంటనే అమలు చేయాలని కోరుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను రిలీజ్ చేయాలని.. ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కొత్త బస్సులను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో సిబ్బంది కొరత ఉందని.. వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

# యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో భర్త అరెస్ట్

కోరుట్ల : యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో మిస్టరీ వీడింది. ప్రేమించి పెళ్లాడిన భర్త భార్యను అదనపు కట్నం కోసమే హత్య చేశాడని పోలీసులు నిర్ధారించారు. హత్యకు సంబంధించిన వివరాలను కోరుట్ల పట్ట ణంలోని పోలీస్టేషన్‌లో మెట్‌పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ బుధవారం వెల్లడ ించారు.కోరుట్ల మండలంలోని మాదాపూర్‌కు చెందిన గంధం దుర్గా ప్రసాద్, రాణి దంపతుల కూతురు వైష్ణవి కొంతకాలంగా యూట్యూబ్ ద్వారా వీడియోలు రూపొందిస్తూ పేరు తెచ్చుకుంది. 10 నెలల క్రితం కోరుట్లలోని ఏస్కొనిగుట్ట కాలనీకి చెందిన చిత్తరి




హరిబాబుతో స్నేహం కుదిరి అది కాస్తా ప్రేమగా మారింది. హరిబాబు తల్లిదండ్రులు వివాహ విషయమై మాట్లాడేందుకు వచ్చి కట్న కానుకలు ఇవ్వాలని కోరగా, వైష్ణవి తల్లిదండ్రులు కట్నం ఇవ్వలేని స్థితిలో ఉన్నామని తెలిపారు.

# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పంటలు సాగు చేయాలి

మెదక్, మార్చి 18 : రైతులు ఆధునిక వ్యవ సాయ పద్ధతులతో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. బుధవారం మెదక్ జిల్లాలోని కౌడిపల్లి మండలం తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా నిర్వహించారు. కిసాన్ మేళాకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ ప్రతిమాసింగ్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులు , వ్యవసాయ రంగంలో జరు గుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవల ంబిస్తూ ఆధునిక వ్యవసాయం చేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర ్వహణ విధానాలు, యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదం ్శనలను ఆసక్తిగా సందర్శించి రైతులతో




ముచ్చటించారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా కిసాన్ మేళా ఏర్పా టు చేయడం జరిగిందని తెలిపారు.ౖతులు, శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రీయ సూచనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com